తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : దర్శనం నారాయణ
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
23 అక్టోబర్ 2025
సంపుటి 65
సంచిక 3
పేజీలు 6
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## రంగంలోకి దిగిన కేసీఆర్

- నేడు ముఖ్య నేతలతో కీలక సమావేశం

- భవన నిర్మాణ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష
- రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- నిర్మాణ పనులు వేగవంతం చేయడం కోసం సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచన

☞ 2

# ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణంపై రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

- ❖ భవన నిర్మాణ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష
- ❖ రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- ❖ నిర్మాణ పనులు వేగవంతం చేయడం కోసం సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచన





తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 22 : ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రి కొత్త భవనాన్ని రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. భవన నిర్మాణ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు ఆధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆధునా తన పరికరాల ఏర్పాటుకు తగినట్లుగా గదుల నిర్మాణం, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, క్షేత్రస్థాయిలో పదిరోజులకు ఒకసారి పర్యటించాలని సూచించారు.

## కూరుకుపోయిన హెలికాప్టర్.. ద్రౌపది ముర్ముకు తప్పిన ప్రమాదం



- కేరళ పర్యటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ప్రమాదం
- కొచ్చి స్టేడియంలో బురదలో కూరుకుపోయిన హెలికాప్టర్
- నాలుగు రోజుల పర్యటనలో భాగంగా జరిగిన ఘటన
- అతి కష్టం మీద పక్కకు నెట్టిన భద్రతా సిబ్బంది
- శబరిమల దర్శనానికి వెళ్తుండగా ఘటన

తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 22 : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కేరళ పర్యటనలో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. ఆమె ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ల్యాండింగ్ సమయంలో బురదలో కూరుకుపోవడంతో కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అయితే, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తేవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నాలుగు రోజుల పర్యటన నిమిత్తం కేరళలో ఉన్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె శబరిమల ....

2

హైదరాబాద్ శివార్లలో
## కాల్పుల కలకలం..
గోరక్షక్‌పై ఇబ్రహీం అనే వ్యక్తి కాల్పులు

- మేడ్చల్ జిల్లా పోచారం పరిధిలో దుండగుడి కాల్పులు
- బాధితుడిని గోరక్షక్ ప్రశాంత్ సింగ్‌గా గుర్తింపు
- ప్రశాంత్ సింగ్‌కు గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలింపు



తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 22 : హైదరాబాద్ శివారు ప్రాంతంలో కాల్పుల ఘటన కలకలం రేపింది. మేడ్చల్ జిల్లా, పోచారం పరిధిలో ఒక వ్యక్తిపై గుర్తు తెలియని దుండగుడు కాల్పులు జరిపి పరారయ్యాడు. ఈ ఘటనలో సోను సింగ్ (ప్రశాంత్ సింగ్) అనే వ్యక్తి గాయపడగా, అతడిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. బాధితుడు ప్రశాంత్ సింగ్ అని పోలీసులు గుర్తించారు. అతని గోరక్షక్‌గా తెలుస్తోంది.

ఇబ్రహీం అనే వ్యక్తితో ప్రశాంత్ సింగ్‌కు వాగ్వాదం చోటు చేసుకుంది. ఆ వాగ్వాదం తీవ్ర స్థాయికి చేరడంతో ఇబ్రహీం తన వద్ద ఉన్న షార్ట్ గన్‌తో ప్రశాంత్‌పై కాల్పులు జరిపినట్లు సమాచారం. ప్రశాంత్ గాయపడటంతో చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

కాల్పులు జరిపిన అనంతరం ఇబ్రహీం పరారీలో ఉన్నాడు. పోచారం ఐటీ కారిడార్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జూబ్లీహిల్స్ కోసం బీజేపీ భారీ వ్యూహం..

ప్రచారానికి కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి!

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బీజేపీ ప్రత్యేక దృష్టి
- 40 మందితో స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల
- ప్రచార బరిలోకి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్
- రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ కూడా ..
- జాబితాలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్
- పొరుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షులకు కూడా చోటు




తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 22 : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికను భారతీయ జనతా పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ ఎన్నికల ప్రచారం కోసం ఏకంగా 40 మందితో కూడిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసి, తమ పూర్తిస్థాయి శక్తిని ప్రదర్శించేందుకు సిద్ధమైంది. ఈ జాబితాలో కేంద్ర మంత్రులు, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి సహా పలువురు జాతీయ, రాష్ట్ర స్థాయి అగ్రనేతలకు చోటు కల్పించడం ప్రాధాన్యం సంతరించుకుంది. జూబ్లీహిల్స్ ప్రచార బాధ్యతలను మోసే వారిలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ వంటి కీలక నేతలు ఉన్నారు. ఈ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా బీజేపీ అధిష్ఠానం జాతీయ స్థాయి నాయకులను రంగంలోకి దించుతోంది. తెలంగాణ నుంచి కూడా పార్టీ ముఖ్య నేతలందరినీ ఈ జాబితాలో చేర్చింది. కేంద్ర మంత్రులు, సికింద్రాబాద్ ఎంపీ జి. కిషన్ రెడ్డి, కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌లతో పాటు...

మిగతా 2 లో..

## ఇంధనం లీకేజ్..

- వారణాసిలో ఇండిగో విమానం అత్యవసర ల్యాండింగ్



తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 22 : కోల్‌కతా నుంచి శ్రీనగర్‌కు వెళ్తున్న ఇండిగో విమానం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసిలో అత్యవసరంగా ల్యాండ్ అయింది. విమానంలో ఇంధన సమస్య తలెత్తడంతో పైలట్లు అప్రమత్తమై అత్యవసర ల్యాండింగ్ చేశారు. విమానంలో ఇంధనం లీక్ అవుతున్నట్లు గుర్తించడంతో సిబ్బంది వారణాసిలోని లాల్ బహదూర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. కోల్‌కతా నుండి టేకాఫ్ అయిన తర్వాత లీకేజీని గుర్తించిన పైలట్లు, వారణాసి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ)ని అత్యవసర ల్యాండింగ్ కోసం అనుమతి కోరారు. దీంతో అధికారులు ల్యాండింగ్ కోసం రన్ వేను క్లియర్ చేశారు. సాయంత్రం 4:10 గంటలకు విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది. విమానంలోని 166 మంది ప్రయాణికులను సురక్షితంగా కిందకు దించారు. ఈ ఘటనపై విమానాశ్రయ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## మంటలు అంటుకుని దగ్ధమైన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సు



- నాదర్‌గుల్‌లో స్కూల్ బస్సులో మంటలు
- అప్రమత్తమై బస్సు దిగిపోయిన డ్రైవర్
- విద్యార్థులను ఇళ్ల వద్ద దింపి వెళుతుండగా ఘటన

తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 22 : హైదరాబాద్‌లోని నాదర్‌గుల్‌లో ఉన్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సులో అగ్ని ప్రమాదం సంభవించింది. బస్సు నుండి ఒక్కసారిగా పొగలు రావడాన్ని గమనించిన డ్రైవర్ వెంటనే అప్రమత్తమై బస్సును నిలిపి దిగిపోయారు. ఆ తరువాత బస్సు పూర్తిగా కాలిపోయింది. పాఠశాల ముగిసిన అనంతరం విద్యార్థులను వారి ఇళ్ల వద్ద దింపి తిరిగి వస్తుండగా కాటేదాన్ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. సమయానికి బస్సులో విద్యార్థులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. బస్సులో విద్యార్థులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

## ఒలింపిక్ హీరో నీరజ్ చోప్రాకు సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ హోదా

- జావెలిన్ స్టార్ నీరజ్ చోప్రాకు గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదా
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా లాంఛనాల ప్రదానం
- పట్టుదల, దేశభక్తికి నీరజ్ నిలువుటద్దం అని కొనియాడిన రాజ్‌నాథ్



వివరాలు 2 లో..

# రంగంలోకి దిగిన కేసీఆర్..

## రేపు ముఖ్య నేతలతో కీలక సమావేశం

మొదటిపేజీ తరువాయి..
తరంగాలు న్యూస్ / డెస్క్ :
జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికను బీఆర్ఎస్ పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. పార్టీ అధినేత కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగి, ఎన్నికల వ్యూహరచనపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా రేపు తన ఫామ్‌హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో ఆయన కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఈ భేటీలో ఉపఎన్నిక ప్రచార సరళిపై చర్చించి, నాయకులకు స్పష్టమైన దిశానిర్దేశం చేయనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక అనివార్యమైంది. ఈ సిట్టింగ్ స్థానాన్ని తిరిగి కైవసం చేసుకోవాలని బీఆర్ఎస్ పట్టుదలగా ఉంది. ఇప్పటికే ఆ పార్టీ అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్ అర్ధాంగి మాగంటి సునీతను ప్రకటించింది. ఆమె నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు 40 మంది స్టార్ క్యాంపెయినర్ల బృందం కూడా ప్రచారంలో చురుగ్గా పాల్గొంటోంది. అయితే, కేసీఆర్ స్వయంగా ప్రచారంలో పాల్గొంటారా? లేదా? అనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు.

మరోవైపు, ఈ ఉపఎన్నికను కాంగ్రెస్, బీజేపీలు కూడా సవాలుగా తీసుకున్నాయి. కాంగ్రెస్ తరఫున నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి బరిలో నిలిచి తమ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. మూడు ప్రధాన పార్టీలు ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా భావిస్తుండటంతో




జూబ్లీహిల్స్‌లో రాజకీయ వేడి తారస్థాయికి చేరింది. ప్రధాన పార్టీలన్నీ ముమ్మర ప్రచారం నిర్వహిస్తుండటంతో నియోజకవర్గ ప్రజలు ఎవరికి పట్టం కడతారనేది ఆసక్తికరంగా మారింది.

# ఒలింపిక్ హీరో నీరజ్ చోప్రాకు

## సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ హోదా

మొదటిపేజీ తరువాయి..
తరంగాలు న్యూస్ / డెస్క్ :
భారత జావెలిన్ సంచలనం, రెండుసార్లు ఒలింపిక్ పతకాల విజేత నీరజ్ చోప్రా ఖాతాలో మరో అరుదైన గౌరవం చేరింది. ఆయనకు భారత ప్రాదేశిక సైన్యంలో (టెరిటోరియల్ ఆర్మీ) గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాను ప్రదానం చేశారు. ఢిల్లీలోని సౌత్ బ్లాక్‌లో ఈరోజు జరిగిన ఓ కార్యక్రమంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ లాంఛనాన్ని పూర్తి చేసి, నీరజ్ భుజంపై గౌరవ చిహ్నాలను అలంకరించారు.

ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. నీరజ్ చోప్రా పట్టుదల, దేశభక్తి, నిబద్ధతకు నిలువుటద్దం వంటి వారని కొనియాడారు. క్రీడారంగంలో ఆయన సాధించిన అద్భుత విజయాలు దేశానికి గర్వకారణమని, ఆయన క్రీడాకారులకు, సైనిక దళాలకు ఒకేలా స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఇతర ఉన్నతాధికారులు, నీరజ్ కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

నీరజ్ చోప్రా 2016 ఆగస్టు 26న రాజ్‌పుతానా రైఫిల్స్‌లో నాయబ్ సుబేదార్‌గా భారత సైన్యంలో చేరారు. అప్పటి నుంచి క్రీడల్లో రాణిస్తూనే దేశానికి సేవ చేస్తున్నారు. టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించి చరిత్ర సృష్టించిన ఆయన, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో రజతం గెలుచుకున్నారు. ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్, ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్‌లోనూ ఆయన స్వర్ణ పతకాలు సాధించారు.

దేశానికి ఆయన అందించిన సేవలు, క్రీడల్లో సాధించిన విజయాలకు గుర్తింపుగా.. నీరజ్ చోప్రాకు ఈ గౌరవ హోదాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ ఏడాది ఏప్రిల్ 16నే ఆమోదించారు. దీనికి సంబంధించిన అధికారిక కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించారు. నీరజ్ చోప్రా ఇప్పటికే పద్మశ్రీ, మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న, అర్జున అవార్డులతో పాటు పరమ విశిష్ట సేవా పతకం, విశిష్ట సేవా పతకం వంటి సైనిక పురస్కారాలను కూడా అందుకున్నారు.

# దీపావళి సమయంలో అదిరిపోయే సేల్స్.. ప్రధాని మోదీపై పరిశ్రమ వర్గాల ప్రశంసలు

తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 22) :
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన 'మేడిన్ ఇండియా' వంటి ఆర్థిక సంస్కరణలు క్షేత్రస్థాయిలో బలమైన ఫలితాలను ఇస్తున్నాయని భారత పారిశ్రామిక రంగ ప్రముఖులు ప్రశంసిస్తున్నారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సీఏఐటీ) నిర్వహించిన సర్వే ప్రకారం, ఈ దీపావళి పండుగ సమయంలో దేశవ్యాప్తంగా అత్యధిక వ్యాపారం జరిగింది. మొత్తంగా రూ. 6.05 లక్షల కోట్ల వ్యాపారం జరిగిందని అంచనా వేస్తున్నారు.

వినియోగదారుల విశ్వాసం, స్వదేశీ ఉత్పత్తులకు లభిస్తున్న ప్రోత్సాహం ఈ గణాంకాల ద్వారా తెలుస్తోందని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. బ్రిక్స్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఛైర్మన్ హర్వాన్ష్ చావ్లా ఐఏఎన్ఎస్ ఛానల్‌తో మాట్లాడుతూ, ఈ దీపావళి బంపర్ దీపావళి



అవుతుందని తాను ముందే చెప్పానని అన్నారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా అమ్మకాలు జరిగాయని అన్నారు.

ఆర్థిక వ్యవస్థలో సరికొత్త ఉత్సాహం కనిపిస్తోందని, ఈ ఘనత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుందని ఆయన వ్యాఖ్యానించారు. 'మేడిన్ ఇండియా' నినాదం ఊపందుకుంటుందని, రానున్న ఆరు నెలల నుంచి సంవత్సర కాలంలో దాని ఫలితాలు స్పష్టంగా కనిపిస్తాయని అన్నారు.

దీపావళి పండుగకు ముందు తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలు వాణిజ్యంపై సానుకూల ప్రభావం చూపాయని పీహెచ్‌డీసీసీఐ



సీఈవో అండ్ సెక్రటరీ జనరల్ రంజిత్ మెహతా అన్నారు. స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధానమంత్రి ప్రజలకు సూచించారని గుర్తు చేశారు. ప్రపంచ వాణిజ్యం అస్థిరంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో దేశీయంగా జరిగిన వ్యాపారంలో 80 శాతం భారతీయ ఉత్పత్తులవే ఉండటం గమనార్హమని అన్నారు.

చాలాకాలం తర్వాత ఈ దీపావళికి వినియోగం పెరిగిందని భారత్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర అధ్యక్షుడు నరేశ్ పచిసియా కోల్‌కతాలో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. వినియోగ సంబంధిత వస్తువులపై జీఎస్టీ తగ్గింపు ప్రభావం వ్యాపార వృద్ధికి దోహదపడిందని అన్నారు. సెప్టెంబర్ 22 తర్వాత జీఎస్టీ రేట్లు తగ్గడం దీపావళి అమ్మకాల పెరుగుదలకు కారణమని అన్నారు.

# కూరుకుపోయిన హెలికాప్టర్.. ద్రౌపది ముర్ముకు తప్పిన ప్రమాదం



మొదటిపేజీ తరువాయి..
శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకోవాల్సి ఉంది. ఇందుకోసం కొచ్చిలోని ప్రమదం స్టేడియానికి హెలికాప్టర్‌లో చేరుకున్నారు. అయితే, హెలికాప్టర్ ల్యాండ్ అయిన సమయంలో దాని టైర్లు ఒకవైపు బురదలో పూర్తిగా దిగబడిపోయాయి. దీంతో అక్కడ ఉన్న భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయంతో హెలికాప్టర్‌ను అతి కష్టం మీద బురద నుంచి బయటకు నెట్టి సురక్షిత ప్రదేశానికి చేర్చారు. ఈ అనూహ్య ఘటనతో షెడ్యూల్ కొద్దిసేపు నిలిచిపోయింది. అనంతరం, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అక్కడి నుంచి శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరి వెళ్లారు. ఈ ఘటనతో అధికారులు భద్రతా ఏర్పాట్లపై సమీక్ష చేపట్టారు.

# జూబ్లీహిల్స్ కోసం బీజేపీ భారీ వ్యూహం..

## - ప్రచారానికి కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి!

మొదటిపేజీ తరువాయి..
తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు కూడా ప్రచారంలో పాల్గొననున్నారు. వీరితో పాటు మాజీ మంత్రులు ఈటల రాజేందర్, డీకే అరుణ, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు వంటి ప్రముఖులు సైతం ప్రచార సారథులుగా వ్యవహరించనున్నారు.

ఈ జాబితాలో బీజేపీ యువమోర్చా జాతీయ అధ్యక్షుడు తేజస్వి సూర్య, ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కె. అన్నామలై వంటి పొరుగు రాష్ట్రాల నేతలకు కూడా స్థానం కల్పించారు. వీరితో పాటు డాక్టర్ కె. లక్ష్మణ్, ధర్మపురి అరవింద్, సుజనా చౌదరి, బూర నర్సయ్య గౌడ్, పొంగులేటి సుధాకర్ రెడ్డి, గరికపాటి మోహన్ రావు సహా మొత్తం 40 మంది నేతలు జూబ్లీహిల్స్‌లో పార్టీ అభ్యర్థి తరఫున ప్రచారం చేయనున్నారు.

# తెలంగాణలోని అన్ని చెక్ పోస్టులు రద్దు.. రవాణాశాఖ కీలక నిర్ణయం



తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 22) : తెలంగాణలో వాహనదారులకు ఊరట కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రవాణా శాఖ చెక్‌పోస్టులను తక్షణమే ఎత్తివేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సీఎం ఆదేశాల మేరకు రవాణా శాఖ ఈ నిర్ణయాన్ని వెంటనే అమలు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

రవాణా శాఖ కమిషనర్ జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం, ఈరోజు సాయంత్రం 5 గంటలలోగా రాష్ట్రంలోని అన్ని చెక్‌పోస్టుల కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేయాలని జిల్లా రవాణా అధికారులు (DTO), డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లను (%ఃుజ%) ఆదేశించారు. ఆగస్టు 28, 2025న విడుదలైన ప్రభుత్వ ఉత్తర్వు (G.O. Ms. No. 58) ప్రకారం ఈ చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

ఈ ఆదేశాల ప్రకారం, రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసేందుకు చెక్‌పోస్టుల వద్ద ఉన్న బోర్డులు, బారికేడ్లు, ఇతర సూచికలను పూర్తిగా తొలగించాలని సూచించారు. ఈ తొలగింపు ప్రక్రియను తప్పనిసరిగా వీడియో తీసి, నివేదికతో పాటు ఉన్నతాధికారులకు పంపాలని స్పష్టం చేశారు. చెక్‌పోస్టుల మూసివేత ప్రక్రియ సాయంత్రం 5 గంటల లోపు పూర్తి కావాలని గడువు విధించారు.

ప్రస్తుతం చెక్‌పోస్టులలో పనిచేస్తున్న సిబ్బందిని వారి సంబంధిత జిల్లా రవాణా కార్యాలయాలకు పంపాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అదేవిధంగా, చెక్‌పోస్టులలో ఉన్న ఫర్నిచర్, రికార్డులు, పరికరాలు, ఇతర వస్తువులను వెంటనే డీటీవో కార్యాలయాలకు తరలించాలని తెలిపారు. క్యాష్ బుక్కులు, రసీదులు, చలాన్లతో సహా అన్ని ఆర్థిక, పరిపాలనా రికార్డులను సరిచూసి భద్రపరచాలని ఆదేశించారు.

చెక్‌పోస్టుల మూసివేత సమాచారాన్ని వాహనదారులకు తెలియజేసేందుకు సంబంధిత ప్రాంతాల్లో పబ్లిక్ నోటీసులు ప్రదర్శించాలని కమిషనర్ సూచించారు. సిబ్బంది పునర్నియామకం, రికార్డుల తరలింపు, చెక్‌పోస్టుల పూర్తి మూసివేతపై సమగ్ర నివేదికను ఈరోజు సాయంత్రం 5 గంటల లోపు తమ కార్యాలయానికి సమర్పించాలని కమిషనర్ స్పష్టం చేశారు.

## సమీక్ష సమావేశంలో పాల్గొన్న టీ.పి.సి.సి. ఉపాధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ



కల్వకుర్తి, అక్టోబర్ 22, తరంగాలు ప్రతినిధి : నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు ఎక్సైజ్, పురావస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష నిర్వహించడం జరిగింది. భూభారతి రైతు సదస్సుల్లో వచ్చిన వినతుల పరిష్కారం, ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు,ఇనాం భూముల పరిష్కారం మరియు రెవెన్యూ అంశాలపై అధికారులు, ప్రజా ప్రతినిధుల తో చర్చించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో నిర్వహించిన సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల్లో ఏవైనా తిరస్కరించాల్సి వస్తే నిశిత పరిశీలన చేసి నిర్ణయం తీసుకోవాలని అధికారులకు సూచించారు. వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. వచ్చిన దరఖాస్తుల్లో ప్రధాన సమస్యలపై చర్చించి నవంబర్ 30లోగాదరఖాస్తులను పరిశీలించాలని ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారానికి రైతులు కోర్టుల చుట్టూ తిరగకుండా రెవెన్యూ కార్యాలయాల్లోనే పరిష్కారానికి అవకాశం కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజల వద్దకే అధికారులు వచ్చి భూ సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తహసీల్దార్లు ఉదయం 8 గంటలకే గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించురు. నవంబర్ 1 నుండి నవంబర్ 30 నాటికి ఈ ప్రక్రియ పూర్తిచేయాలని నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భదవత్ సంతోష్, కల్వకుర్తి ఎమ్మెల్యే కాసిరెడ్డి నారాయణ రెడ్డి , జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్, డీఎఫ్ఓ, రోహిత్, గోపి మరియు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి కోటిరూపాయల చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపీఎస్



కల్వకుర్తి, అక్టోబర్ 22, తరంగాలు ప్రతినిధి : నాగర్ కర్నూల్ జిల్లా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించినటువంటి పెద్దకొత్తపల్లి పి.సి. కి చెందిన 2009 బ్యాచ్ కానిస్టేబుల్ మహేందర్ పి.సి. 2158 యొక్క కుటుంబానికి జిల్లా ఎస్పీ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ చేతులమీదుగాకోటి రూపాయలు" చెక్కును భార్య అంజలి కి అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలోఎస్.బి.ఐ.రీజినల్ మేనేజర్ సునీత మాట్లాడుతూ మహేందర్ అకౌంట్ పోలీసు శాలరీ ప్యాకేజీ లోఉన్నందున ఈ పాలసీ క్రింద కోటి రూపాయలను భార్య అంజలికి ఇవ్వడం జరిగిందని. అలాగే 1000 ఇన్సూరెన్ క్రింద తల్లి నిరంజనమ్మ కి 20 లక్షల చెక్కును ఎస్పీ చేతుల మీదుగా అందచేయడం జరిగిందనీ తెలిపారు. ప్రజలందరూ ఈ యొక్క పాలసీనిఉపయోగించుకోవాల్సిందిగాసూచించారు. జిల్లాలో ఉన్న పోలీస్ ఆఫీసర్స్ అందరూ కూడా ఈ ఇన్సూరెన్స్ ప్లాన్ నుచేసుకొవలని జిల్లా ఎస్పీ దిశ నిర్దేశాలు చేశారు. ప్రజలందరూ కూడా ఈ యొక్క ఇన్సూరెన్స్ ప్లాన్ చేసుకుంటే మనకు ఏమైనా జరగరానిది జరిగితే మన ఫ్యామిలీ రోడ్డున పడకుండా ఉంటుందని జిల్లా ఎస్పీ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ.ఎన్. వెంకటేశ్వర్లు, సి.సి. బాలరాజు, పోలీస్ ఫ్యామిలీ కోఆర్డినేటర్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ,బ్యాంకు సిబ్బంది మరియు మహేందర్ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## వరి కోతలను పరిశీలించిన డీఏవో పుల్లయ్య



పాలేరు ఆర్సీ,22 అక్టోబర్ ( తరంగాలు) : కూసుమంచి మండలంలోని పెరికసింగారం గ్రామంలో వరి కోతలను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మండల అధికారిణి వాణి ఆధ్వర్యంలో బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోత సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. రైతులతో విత్తన రకం, దిగుబడి ఎరువుల వాడకం మొదలగు అంశాల గురించి చర్చించారు. అనంతరం కూసుమంచి గ్రామంలోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేశారు. డీలర్లు అందరూ ఎరువులు పురుగుమందులు, విత్తన చట్టాలకు లోబడి వ్యాపారం చేయాలని, లైసెన్స్ నందు పీసీలు ఓ ఫామ్స్ ను పొందుపరచాలని సూచించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని సందర్శించి, రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణాధికారులు నవీన్, రవీందర్, వంశీకృష్ణ, సౌమ్య, ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

# పేదలసొంతింటికలనెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి.అక్టోబర్ 22. తరంగాలు ప్రతినిధి: తలకొండపల్లి మండల కేంద్రములో ఇందిరమ్మ ఇళ్ళకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ బుధవారం శంకుస్థాపన చేశారు. మండల కేంద్రానికి చెందిన పోతుగంటి మాధవి, రమేష్,పోతుగంటి సిద్దమ్మ, శ్రీను మరియు నూకం నర్సమ్మ, రమేష్ లకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసారు. బుధవారం ఎమ్మెల్యే ముఖ్య అతిధులుగా హాజరై ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా వారు. మాట్లాడుతూ,, పదేండ్ల కాలంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వకుండా పేదలకు అన్యాయం చేసారనీ ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వంమనీ అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అయినా లబ్ధిదారులకు 5లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ అనంతరం మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, లబ్ధిదారులకు ప్రోసిండింగ్ పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ అంజయ్య గుప్తా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాకి కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి రవీందర్, బ్లాక్ కార్యదర్శి కృష్ణ, అవాంఛ నరసింహ రాజిరెడ్డి, గ్రామ అధ్యక్షుడు రమేష్, పుట్ట పాండు, బాల యాదగిరి, మీసేవ మల్లేష్, పోతుగంటి గణేష్,కాటిక నరేష్ ఆరిఫ్,నూకం శేఖర్, పెరుమల సురేష్, పోతగంటి జంగయ్య, పోతుగంటి రమేష్, పోతుగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాపాస్ కిసాన్ యాప్ అమలు వెనక్కి తీసుకోవాలి

## - అక్టోబర్ 25న జనగామలో పత్తి రైతుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి



జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 22,(తరంగాలు): కాపాస్ కిసాన్ యాప్" వలన రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కాబట్టి వెనక్కి తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య అన్నారు. ప్రస్తుతం పత్తి కొనుగోళ్లలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాపాస్ కిషన్ యాప్ రైతులకు సౌకర్యం కలిగించాల్సింది పోయి, తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. ఈ యాప్ సాంకేతిక లోపాలు, చెల్లింపుల ఆలస్యం, డేటా తప్పులు, ఇంటర్నెట్ సమస్యలు రైతుల ఆర్థిక నష్టాలకు కారణమవుతున్నాయి. రైతులు చెమటోడ్చి పండించిన పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించే సమయంలో యాప్లో ఓటీపీ రాకపోవడం, సర్వర్ పనిచేయక పోవడం, డేటా అప్లోడ్ కాకపోవడం వంటి సమస్యలతో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తదని కాబట్టి యాప్లో పత్తి నాణ్యత (గ్రేడ్) సరిగా నమోదు కాకపోవడం వల్ల రైతులకు తక్కువ రేట్లు చూపబడుతున్నాయి. చాలామంది రైతులకు చెల్లింపులు పెండింగ్ స్థితిలో ఉండి వారాల తరబడి బ్యాంక్ ఖాతాల్లో డబ్బు జమ కావడం ఉండే అవకాశం ఉంది గ్రామీణ ప్రాంతాల్లో నెట్వర్క్ బలహీనంగా ఉండడం వల్ల యాప్ పూర్తిగా పనిచేయక రైతులు మార్కెట్ కార్యదర్శుల లేదా కమిషన్ ఏజెంట్లపై ఆధారపడుతున్నారు. ఈ పరిస్థితి అవినీతికి దారితీస్తోంది. తెలంగాణ రైతు సంఘం కేంద్ర ప్రభుత్వానికి కింది డిమాండ్లు చేస్తుంది. కాప్స్ కిసాన్ యాప్లోని అన్ని సాంకేతిక లోపాలను వెంటనే సరిచేయాలి. యాప్ను తెలుగు భాషలో అందుబాటులోకి తేవాలి. రైతులకు యాప్ వాడకం గురించి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి. యాప్ లోపాల కారణంగా చెల్లింపులు ఆలస్యమైతే వడ్డీతో చెల్లించే విధానం తీసుకురావాలి. యాప్తోపాటు మాన్యువల్ రికార్డింగ్ సిస్టమ్ కూడా కొనసాగించాలి. కేంద్ర ప్రభుత్వం దేశంలో అత్యధిక సాగు అయ్యే పంటగా ఉన్న పత్తి పంటను ప్రైవేటు పరం చేయడం కోసం ప్రైజ్ డిప్యూసిటీ పేమెంట్స్ స్కీం అదేవిధంగా కాప్స్ కిసాన్ యాప్ వంటివి తీసుకువస్తూ క్రమంగా సిసిఐ ని లేకుండా చేయడం కోసం కుట్ర చేస్తుందని కాబట్టి రైతాంగం దీన్ని పసిగట్టాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు రాయపురం బిక్షపతి, నల్ల తీగల శీను, రైతు సంఘం గ్రామ అధ్యక్షుడు కాట సుధాకర్,నరసింహ, మంచాల కుమార్, యస్ కే మున్నా, భాష పాల్గొన్నారు

# ప్రతీ ఎకరానికి రెండు పంటలకు సాగు నీరు అందించే బాధ్యత నాది







రఘునాథపల్లి, అక్టోబర్ 22, తరంగాలు : రైతు పక్షపాతిగా ఉంటూ ప్రజా సంక్షేమానికి, మహిళా సంక్షేమనికి కృషి చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని,ప్రతీ ఎకరానికి రెండు పంటలకు సాగు నీరు అందించే బాధ్యత నాది అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. రఘునాథపల్లి మండలం ఖిలాషపూర్, మంగలి బండ తండా, జాఫర్ గూడెం, వెల్ది గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక అభివృద్ధి నిధులను స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి తీసుకువచ్చానని తెలిపారు. గడిచిన 2ఏళ్లలోనే 1400కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఏడాదిలో అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజల కళ్ళ ముందు ఉంచుతానని హామీ ఇచ్చారు. ఒక్క రఘునాథపల్లి మండలంలోనే ప్రతీ తండాకు పక్కా రోడ్డు ఉండాలని 30కోట్లతో అన్ని తండాలకు బిటీ రోడ్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. నీడిగొండ, ఫతేషాపూర్, మాదారం మీదుగా ఖిలాషపూర్ వరకు 6కోట్లతో బిటీ రోడ్డు పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి కాలువల వెంట, రిజర్వాయర్ల వెంట తిరుగుతూ అధికారులతో మాట్లాడుతూ కాలువలు తీయించడం, మారమ్మత్తు పనులు చేయించడం, సిసి లైనింగ్ చేయించడం వల్ల ఈ రోజు అశ్వరావుపల్లి కుడి కాలువ ద్వారా రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాలకు రెండు పంటలకు సాగు నీరు అందించగలుగు తున్నామని అన్నారు. యాసంగిలో కూడా పటేల్ గూడెం చెరువు నింపి రఘునాథపల్లి రైతులకు సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు. ప్రజలందరూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా క్లినింగ్ మిషన్, మయిస్చర్ మిషన్, త్రాగు నీరు, విద్యుత్ లైట్లతో పాటు ఇతర ఏర్పాట్లు చేయాలని నిర్వహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడవకుండా సరిపడా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. కల్లానికి వచ్చిన ధన్యంలో ఒక్క గింజ కూడా తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. మహిళలకు ఉపాధి కల్పించాలి మహిళా సంఘాలను బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతోనే మహిళా సంఘాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వకూడదని ఎవరైనా డబ్బులు అడిగితె తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే ధాన్యం అమ్ముకోవాలని, దళారుల వద్దకు వెళ్లి నష్ట పోవద్దని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోతె మిల్లర్లు కనీసం 2వేలు కూడా పెట్టారని, దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనడం లేదని వెల్లడించారు. మొదటి గ్రేడ్ రకం ధాన్యానికి 2389రూ-పాయలు, సాధారణ రకం ధాన్యానికి 2369 రూపాయల మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు వివరించారు. ఈ సీజన్లో రైతులకు మద్దతు ధరతో పాటే బోనస్ డబ్బులు కూడా రైతుల ఖాతాలలో వారం రోజుల లోపలనే జమ కానున్నాయని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకొవాలని, రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మాలని కోరారు. రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. దేశంలోనే ఎక్కడా లేని రైతు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు 500రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఆర్డివో, డిఆర్ డివో, తహసీల్దార్, ఎంపిడివో, ఏఈవో, డిపిఎం, ఎపిఎం, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించాలి

- శాశ్వత ప్రాతిపదికన ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలి
- ఆలయ ఆవరణలో పచ్చదనాన్ని పెంపొందించాలి
- రేడిమేడ్ టాయిలెట్స్ ఏర్పాటు చేసి భక్తులకు అందుబాటులో ఉంచాలి
- పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక ద్రుష్టి పెట్టాలి
- హెల్త్ క్యాంప్, పోలీస్ క్యాంప్ ఏర్పాటు చేయాలి
- ఆలయ అభివృద్ధిలో ప్రజలు, దాతలు భాగస్వాములు కావాలి
- మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి









స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 22, తరంగాలు : జీడికల్ ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించి శాశ్వత ప్రాతిపదికన 5నుండి 10కోట్లతో పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. వచ్చే నెల లో జరగనున్న లింఘాల ఘనపూర్ మండలం జీడికల్ శ్రీరామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలను పు-రస్కరించుకొని చేపట్టాలిసిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఆలయం వద్ద స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వచ్చే నెల 4 వ తేదీ నుండి 17 వరకు జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. వచ్చే నెల 10 వ తేదీన జరిగే స్వామి కల్యాణనికి అన్ని శాఖల అధికారులు సమన్వయము గా పని చేయాలని అన్నారు. గుడి పక్కన ఆలయ ప్రహరీ గోడ నుండి గుండం వరకు మెట్లు, రెండు గుండాల వద్ద ఫెన్సింగ్, గ్రామం నుండి ఆలయానికి వచ్చేందుకు సీసీ రోడ్, కల్యాణ మండపం వద్ద పిచ్చి చెట్లను తొలగింపు,ల్యాండ్ లేవలింగ్ తదితర పనులను వెంటనే చేపట్టాలని తెలిపారు. అటవీ శాఖ అధికారుల సహకారంతో స్వామి నిత్య కైంకార్యానికి పూల తోట ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ సమీపం అంత శు భ్రంగా గా చేసి.... నీడ ను ఇచ్చే చెట్ల ను పెట్టి... పచ్చదనం తో ఆలయ పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేలా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. సెంట్రల్ లైటింగ్, రెడీ మెడ్ గా ఉండే టాయిలెట్స్ లను అందుబాటులో పెట్టాలని వెల్లడించారు. శానిటేషన్ పక్కాగా జరగాలని, 24 గంటలు తాగు నీరు, విద్యుత్, మెడికల్ క్యాంపు, పోలీస్ భద్రత ఉండాలని అధికారులకు సూచించారు. నవంబర్ 3 వ తేదీ వరకు అన్ని పనులు అయిపోవాలని తెలిపారు. ముమ్మందు జీడికల్ దేవస్థానంకి సంబంధించి మాస్టర్ ప్లాన్ త-యారు చేసి శాశ్వత అభివృద్ధి పనులను చేపట్టే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఆలయ అభివృద్ధిలో ప్రజలు, దాతలు కూడా భాగస్వామ్యం కుడా ఉండాలని కోరారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ.... వివిధ శాఖల సమన్వయంతో గత జాతరను విజయవంతంగా నిర్వహిం చామని ప్రత్యేక దృష్టితో ఈసారి కూడా అన్ని శాఖల అధికారులు వివిధ రకాల అభివృద్ధి పనులను చేపట్టి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. బ్రహ్మోత్సవాలు సజావుగా జరిగేందుకు జనగామ ఆర్డిఓ గోపీరామ్ ని స్పెషల్ అధికారిగా నియమించామని... అలాగే కంట్రోల్ రూమ్ రూమును కూడా ఏర్పాటు చేసి ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తగు చర్యలు తీసుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు. సీసీ రోడ్, మెట్లు, బుష్ క్లియరెన్స్, తాత్కాలిక టాయిలెట్స్ ఏర్పాటు చేస్తామని... ఎక్కువ శానిటేషన్ వర్కర్స్ పెట్టి ఆలయ పరిసరాలన్నీ పరిశు భ్రంగా ఉండేల చూడాలని డిపిఓ ని ఆదేశించారు. శాశ్వతంగా కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణంకి కుడా చర్యలు తీసుకుంటామని, మెడికల్ సిబ్బంది, మెడిసన్స్, అంబులెన్స్ అందుబాటులో ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారికి తెలిపారు ఫైర్ సేఫ్టీ తీసుకోవాలని, ఎక్కువ బస్ లు తిరిగేలా ఆర్టీసీ అధికారులు చూడాలని, గత జాతర సందర్భంగా శాశ్వతంగా ట్రాన్స్ఫర్మ్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ప్రోటోకల్ సమస్యలు రాకుండా,చైన్ స్నాచింగ్ జరగకుండా గట్టి భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. క్లోరినేషన్ చేస్తూ ఉండాలని, రోజుకి 3 సార్లు టెస్ట్ చేస్తూ... తాగు నీరు ఎలాంటి కలుషితం జరగకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రాజా మహేందర్ నాయక్, ఆర్డీ వో గోపిరామ్, డిపిఓ స్వ-రూప, ఆలయ చైర్మన్ నరసింహులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి వంశీ, డైరెక్టర్ లు, విద్యుత్, ఇంజనీరింగ్, మెడికల్ తదితర శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నమస్తే తెలంగాణ కార్యాలయంపై దాడి ప్రజాస్వామ్యంపై దాడి వంటిదే

- దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి



హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 22, తరంగాలు : మడికొండలో ఉన్న నమస్తే తెలంగాణ దినపత్రిక కార్యాలయంపై జరిగిన దాడిని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కుమారుడు, యువజన కాంగ్రెస్ నాయకునిపై అసత్య రాతలు రాస్తున్నారనే నెపంతో ఆయన అభిమానులు పత్రికా కార్యాలయంపై దాడికి దిగడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే నిరసన తెలియజేయడానికి అనేక మార్గాలు ఉన్నాయని, అంతేగానీ భౌతిక దాడులకు పాల్పడటం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. పత్రికా కార్యాలయంపై దాడి చేయడం అంటే, ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన మీడియా గొంతు నొక్కడమేనని, ఇది యావత్ సమాజాన్ని కించపరిచినట్లేనని ఆయన వ్యాఖ్యానించారు. అధికార పార్టీ నాయకుల అండదండలతోనే ఈ దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. పోలీసులు తక్షణమే ఈ ఘటనపై స్పందించి, దాడిలో పాల్గొన్న వారిని గుర్తించి, కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పోలీసు శాఖపై ఉందని కొలను సంతోష్ రెడ్డి స్పష్టం చేశారు.

# కీచక ఉపాధ్యాయునిపై సస్పెన్షన్ వేటు

## - ఉత్తర్వులు జారీ చేసిన డీఈఓ డాక్టర్ శ్రీజ



పాలేరు ఆర్సీ, 22 అక్టోబర్ (తరంగాలు) : పాఠశాల విద్యార్థినీలకు విద్యాబోధన చేయకుండా, తాకరాని చోట తాకుతూ అసభ్యకరంగా ప్రవర్తించిన కీచక ఉపాధ్యాయునిపై విద్యాశాఖ అధికారులు ఎట్టకేలకు చర్యలు తీసుకున్నారు. కూసుమంచి మండలంలోని నరసింహులగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో జీ.వీరయ్య అనే ఉపాధ్యాయుడు వికృత చేష్టలతో విద్యార్థినీల పై లైంగిక వేధింపులకు పాల్పడిన విషయం పలు పత్రికలలో ప్రచురితం కాగా, విచారణ చేపట్టిన మండల విద్యాశాఖ అధికారి జిల్లా అధికారులకు విచారణ అంశాలు తెలపగా తీవ్రంగా పరిగణించిన జిల్లా విద్యాశాఖ అధికారిణి డాక్టర్ శ్రీజ విచారించి వెంటనే సదరు ఉపాధ్యాయుడు పై సస్పెన్షన్ వేటు వేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లితండ్రులు, సామాజిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# ఖానాపురం గ్రామ లంబాడీ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక

## - అధ్యక్షులుగా భూక్యా నాగ నాయక్



ఖానాపురం, అక్టోబర్ 22,తరంగాలు: ఖానాపురం మండలంలోని నర్సంపేట నియోజకవర్గం లంబాడి జేఏసీ కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ ఆదేశానుసారంగా ఖానాపురం మండల లంబాడి జేఏసీ కమిటీ అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్,లంబాడి మండల నాయకులు జాటోత్ సదర్ లాల్,బాధవత్ బాలకిషన్,జాటోత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో ఖానాపూరం టేకుల్ తండా గ్రామంలోని లంబాడి జేఏసీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులుగా భూక్యా నాగ నాయక్,ముఖ్య సలహాదారులు బోడ దేవా నాయక్,కో కన్వీనర్ గా భూక్యా నవీన్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు బోడ దేవా నాయక్,బోడ పుల్ సింగ్ నాయక్,గుగులోతు కిరణ్ నాయక్,భూక్యా రవి నాయక్,బానోత్ రవేష్ నాయక్,భూక్య నవీన్ నాయక్,ఆంగోత్ లింగ నాయక్,బోడ స్వామి నాయక్,అజ్మీరా రాజు నాయక్,మాలోత్ రాజేందర్ నాయక్,గుగులోత్ యాకన్నా నాయక్,బోడ రూపుసింగ్,భూక్యా స్వామి నాయక్,బోడ వెంకన్న నాయక్,వాంకుడోత్ భద్రు నాయక్, భూక్యా నంద్యా నాయక్, బోడ మంగ్య నాయక్ తండా వాసులు పాల్గొన్నారు.

# అయోధ్య నగర్ గ్రామ లంబాడీ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక

## - అధ్యక్షులుగా భూక్యా బిక్షపతి నాయక్





ఖానాపురం, అక్టోబర్ 22, తరంగాలు : ఖానాపురం మండలంలోని నర్సంపేట నియోజకవర్గ లంబాడి జేఏసీ కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ ఆదేశానుసారంగా ఖానాపురం మండల లంబాడి జేఏసీ కమిటీ అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్,లంబాడి మండల నాయకులు జాటోత్ సదర్ లాల్,బాధవత్ బాలకిషన్,జాటోత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో అయోధ్య నగర్ గ్రామంలోని లంబాడి జేఏసీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులుగా భూక్యా బిక్షపతి నాయక్,ముఖ్య సలహాదారులు తేజవత్ రాజు నాయక్,కో కన్వీనర్ గా మల్లేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు తేజవత్ రాజు నాయక్,ముఖ్య సలహా దారులు జరుకుల తావుర్య నాయక్,గుగులోతు రాజేష్ నాయక్,భూక్య వీరన్న నాయక్,తేజావత్ నగేష్ నాయక్,గుగులోతు సాయి నాయక్, బానోత్ విజయ్ నాయక్,జరుపుల అశోక్ నాయక్,తేజావత్ నాగరాజు నాయక్,భూక్య భద్రు నాయక్,గుగులోతు దేవుల నాయక్,గుగులోతు మోతిలాల్ నాయక్,హరిలాల్ నాయక్,కార్తీక్ నాయక్,రాకేష్ నాయక్,విజయ్ నాయక్,వినయ్ నాయక్,జి వీరన్న నాయక్,హరీష్ నాయక్,మూడు సురేష్ నాయక్ తండా వాసులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబ సభ్యులకు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పరామర్శ



తరంగాలు న్యూస్ / మెదక్, అక్టోబర్ 22 : మెదక్ మండల పరిధిలోని పేరూర్ గ్రామానికి చెందిన చింతకింది అంజమ్మ మృతి చెందగా ఆమె అంతక్రియలు మంగళవారం గ్రామ శివారులో మంజీరా నది ఒడ్డున వైకుంఠ దామంలో నిర్వహించారు. అనంతరం కులస్తులు అందరూ కలిసి మంజీరా నదిలో స్నానానికి వెళ్లగా చింతకింది శ్రీకృష్ణ కాలుజారి నీటిలో మునిగిపోయాడు, అతడిని కాపాడడానికి చింతకింది బీరయ్య మంజీరా నదిలోకి దిగాడు. అతను కూడా నీటిలో మునిగి ఇద్దరు గల్లంతయ్యి మృతి చెందారు. ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి బుధవారం మెదక్ జిల్లా ఆసుపత్రికి చేరుకొని మార్చురీలో ఉన్న మృతదేహాలను పరిశీలించారు. అనంతరం ఇరు కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చి మనో ధైర్యాన్నిహాజలిపారు. రెండు కుటుంబాలకు రూ 5000/- చొప్పున రూ. 10000/- ఆర్థిక సహాయం అందజేశారు. అంతక్రియలకు హాజరై స్నానాలు చేస్తుండగా ఈ సంఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, నాయకులు జయరాం రెడ్డి, కిష్టయ్య, రాము, యాద గౌడ్, యాదగిరి, శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# యువతను ప్రోత్సాహస్తూ.. క్రీడా కిట్లు అందజేసిన తరుణ్ నాయక్



తరంగాలు న్యూస్ / తుర్కపల్లి, అక్టోబర్ 22 : మండలంలోని బిల్య నాయక్ తండా గ్రామంలోని యువకులను క్రీడల పట్ల ప్రోత్సహించే ఉద్దేశంతో మైత్రి బంజారా యూత్ సభ్యుల కోరిక మేరకు యువ కాంగ్రెస్ నాయకుడు గుగులోత్ తరుణ్ నాయక్ క్రీడా సామాగ్రిని (వాలీబాల్ మరియు కిట్టు) అందజేశారు. గ్రామంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి, యువతను మంచి మార్గంలో నడిపించడానికి క్రీడలు దోహదపడతాయని ఈ సందర్భంగా గుగులోత్ తరుణ్ నాయక్ పేర్కొన్నారు. యువత చదువుతో పాటు ఆటలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడోత్ సుధాకర్ నాయక్, మాజీ వార్డు మెంబర్ గుగులోత్ బుజ్జి వీరు నాయక్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు నవీన్ నాయక్, గ్రామ యువకులు, మైత్రి బంజారా యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలి - సీఐ చరమంద రాజు




తరంగాలు న్యూస్ / గరిడేపల్లి, అక్టోబర్ 22 : సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు సూచించారు. గరిడేపల్లి మండలంలోని కుతుబ్ షాపురం గ్రామంలో బుధవారం నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలు, వృద్ధులు సైబర్ నేరగాళ్ల లక్ష్యంగా మారే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు. తెలియని వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్, వాట్సాప్ కాల్స్ లిఫ్ట్ చేయకూడదని సూచించారు. మహిళల పట్ల ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఆ దిశగా షీ టీమ్స్ నిరంతరం పనిచేస్తున్నాయని తెలిపారు. మైనర్ బాలికల పట్ల అసభ్య ప్రవర్తన చేస్తే పోక్సో చట్టం కింద తీవ్రమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. యువత ఆన్లైన్ డేటింగ్ యాప్స్ వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ నెల 25న హుజూర్నగర్‌లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను యువతి-యువకులు సద్వినియోగం చేసుకోవాలని సీఐ చరమంద రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్, పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో అంతర్జాతీయ రవాణా చెక్పోస్టులు బంద్





తరంగాలు న్యూస్ / సంగారెడ్డి, అక్టోబర్ 22 : అంతర్ రాష్ట్ర రవాణా చెక్ పోస్టులను మూసివేయాలని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఇప్పటివరకు కొనసాగిన సంగారెడ్డి జిల్లా మొగుడం పల్లి మండలం మాడిగి చెక్ పోస్టును రవాణా శాఖ అధికారులు మూసివేశారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా జిఎస్టి అమలు కావడంతో పలు రాష్ట్రాలలో రవాణా చెక్ పోస్ట్ లను ఎత్తి వేశారు. మన రాష్ట్రంలో రవాణా శాఖ చెక్ పోస్టులను ఎత్తివేయాలని అనుకున్నా వాయిదా పడుతూ వస్తోంది. అయితే ఇటీవల తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా పలు చెక్ పోస్టులపై ఏసిబి దాడులు చేయడం, ఆ దాడులలో లెక్కల్లో లేని మొత్తం ఏసిబి కి దొరికింది, ఈ నేపథ్యంలో రవాణా శాఖ చెక్ పోస్ట్ లు అవినీతికి అడ్డా గా మారాయని ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని చెక్ పోస్టులను మూసివేయాలని, సాయంత్రం 5గంటల కల్లా నివేదిక ఇవ్వాలని ఆదేశించడం తో, రవాణా శాఖ అధికారులు రంగం లోకి దిగి చెక్ పోస్టులను మూసి వేయించే కార్యక్రమం ను చేపట్టారు. ఈ దిశగా బుధవారం రవాణా శాఖ చెక్పోస్ట్ లో కార్యాలయం బోర్డులను, రోడ్డు కు అడ్డంగా పెట్టిన బారికేడ్లు ను తొలగించారు. టెంపరరీ గా ఉన్న వాటిని తీసేసారు. కార్యాలంలోని ఫర్నిచర్, కంప్యూటర్, రికార్డులను జిల్లా రవాణా శాఖ కార్యాలయం కు తరలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల, తమ శాఖ కమీషనర్ సర్కులర్ మేరకు ప్రజల సౌకర్యర్థం చెక్ పోస్ట్ లను మూసివేస్తున్నట్లు రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్ వెంకట్ రమణ తెలిపారు. ప్రస్తుతం ఆన్లైన్ వ్యవస్థ ఉన్నందున ప్రజలకు అవసరమయ్యే సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి రాష్ట్ర బోర్డర్ లోకి ప్రవేశం కు ముందే పర్మిట్లు తీసుకోవచ్చని, పర్మిట్లు లేకుండా ప్రవేశిస్తే జరిమానా లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





తరంగాలు న్యూస్ / మెదక్, అక్టోబర్ 22 : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం అందజేసే మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. కౌడిపల్లి మండల వెల్మ కన్నె గ్రామంలో బుధవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ కేంద్రం, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా 498 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో దాదాపు 100 కేంద్రాల్లో దాన్యం రావడం మొదలైంది అన్నారు. కేంద్రాల దగ్గర రైతులు ధాన్యాన్ని ఆరబెడుతున్నారని అందులో మాయిచ్చరైన ధాన్యానికి టోకెన్ అందిస్తున్నామని, టోకెన్ అందించడం తో పాటు మిల్లులకు కూడా ట్యాగింగ్ ఇచ్చేస్తున్నామన్నారు. ధాన్యం సరఫరాకు వాహనాలన్ని సిద్ధంగా ఉన్నాయని, ధాన్యం కొనుగోలు బిల్లులు త్వరగా చెల్లించేందుకు కూడా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. రామాయంపేట మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రవాణా అవుతుందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోస పోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించాలని తెలిపారు. అనంతరం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన గుణాత్మక విద్యకు సోపానాలని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద పిల్లలందరూ కూడా నాణ్యమైన విద్యద్వారా అభివృద్ధి పథంలోకి రావాలని, అది ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందని కావున విద్యార్థులకు లెక్కలు, ఆంగ్లం మీద పట్టు సాధించే విధంగా తర్ఫీది ఇవ్వాలని సూచించారు. విద్యార్థులతో 30 నిమిషాల సేపు పాఠ్యాంశాలపై వివిధ ప్రశ్నలు అడిగి పలు అంశాల గురించి విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయిని పదినిమిషాలు పాఠం చెప్పించి తర్వాత ఆమెను అభినందించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులకు, బాలింతలకు, అంగన్వాడీ కేంద్రం అమలు చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని, చిన్నారుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో జోరుగా ఇంటింటి ప్రచారం బి ఆర్ యస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునితా గోపినాథ్ కు మద్దతుగా ప్రచారం

## - మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి




నయా తెలంగాణ న్యూస్ / జుబ్లిహిల్స్, అక్టోబర్ 22 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపును ఆకాంక్షి-స్తూ మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి బుధవారం జోరుగా ఇంటింటి ప్రచారం ప్రచారం నిర్వహించారు. ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని సుల్తాన్ నగర్ లో ఆమె ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాల్సిందిగా ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయన్నారు. కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో ఎన్నికల ముందు ప్రజలకు హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ చేసిన మోసాన్ని ఉప ఎన్నిక ప్రచారంలో ప్రజలకు తెలిపి బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం కృషి చేస్తామన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో శంకరంపేట్ ఆర్ మండల పార్టీ అధ్యక్షులు పట్లూరి రాజు, నాయకులు సుంకరి కుమార్ గౌడ్, హైమద్, జుబేర్ హసన్, నాగార్జున, నీలరాజు, రమేష్, చందర్, వెంకట్రాంరెడ్డి, అత్తెల్లి నాగరాజు, ఇమ్మడి నరేష్, బైండ్ల రాజకుమార్, దినాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నారా వారి ఇంట ప్రారంభమైన పెళ్లి సందడి..

టాలీవుడ్ హీరో నారా రోహిత్ త్వరలోనే ఓ ఇంటివాడు కాబోతున్నారు. ఆయన తన ప్రేయసి శిరీషతో కలిసి వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారు. ఇరు కుటుంబ సభ్యులు వీరి పెళ్లికి సంబంధించిన ముహూర్తాన్ని తాజాగా ఖరారు చేశారు. అక్టోబర్ 30వ తేదీ రాత్రి 10:35 గంటలకు హైదరాబాద్‌లో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించనున్నారు. ఈ వివాహ వేడుకలు మొత్తం నాలుగు రోజుల పాటు అత్యంత వైభవంగా జరగనున్నాయని సమాచారం. పెళ్లి సందడి అక్టోబర్ 25న హల్దీ వేడుకతో ప్రారంభం కానుంది. అనంతరం అక్టోబర్ 26న సంప్రదాయబద్ధంగా పెళ్లికొడుకు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య అక్టోబర్ 28న మెహందీ వేడుకను ఎంతో సందడిగా జరపడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత నారా రోహిత్ ఓ వైపు సినిమాలతో బిజీ అవుతూనే, మరోవైపు వ్యక్తిగత జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించనుండటంతో ఆయన అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.







# అల్లు అర్జున్ సినిమాలో బంపరాఫర్ కొట్టేసిన పూజా హెగ్డే

స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్, తమిళ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం గురించి ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో ఓ ప్రత్యేక గీతం కోసం స్టార్ హీరోయిన్ పూజా హెగ్డేను సంప్రదించినట్లు, ఆమెకు ఏకంగా రూ. 5 కోట్ల పారితోషికం ఆఫర్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ వార్త ప్రస్తుతం టాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఇటీవల రజినీకాంత్ హీరోగా వచ్చిన 'కూలీ' సినిమాలో పూజా హెగ్డే చేసిన స్పెషల్ సాంగ్‌కు అద్భుతమైన స్పందన లభించింది. ఈ పాట విజయంతో ఆమెకు అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే క్రమంలో అల్లు అర్జున్, అట్లీలు తమ సినిమాకు పూజా హెగ్డే ఐటమ్ సాంగ్ అయితే కచ్చితంగా ప్లస్ అవుతుందని భావించినట్లు సమాచారం. ఈ ప్రతిపాదనకు ఆమె కూడా సానుకూలంగా స్పందించినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. సినిమా విజయంలో ఈ పాట కీలకమవుతుందని చిత్ర బృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. '%ూూ22ఇూ%6' అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. సుమారు రూ. 700 కోట్ల భారీ బడ్జెట్‌తో సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్‌గా దీన్ని రూపొందిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు నెలకొన్న ఈ ప్రాజెక్టును అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఏప్రిల్ 8న అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం ముంబైలో ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతోంది. ఈ సినిమాలో అల్లు అర్జున్ సరసన ఏకంగా ఆరుగురు కథానాయికలు నటించనున్నారని కూడా ప్రచారం జరుగుతోంది. వారిలో దీపికా పదుకొణే, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, రష్మిక మందన్న వంటి ప్రముఖ తారల పేర్లు వినిపిస్తున్నాయి. అయితే, పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ విషయంపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.



# మోస్ట్ వాంటెడ్ సైనికుడు.. ఆసక్తికరంగా

## ప్రభాస్ కొత్త సినిమా పోస్టర్!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తన అభిమానులకు పుట్టినరోజు కానుక ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం టైటిల్‌ను నేడు ప్రకటించనున్నట్లు చిత్రబృందం అధికారికంగా వెల్లడించింది. ఈ మేరకు ఓ ఆసక్తికరమైన పోస్టర్‌ను విడుదల చేసి అంచనాలను పెంచింది. ప్రస్తుతం 'రాజాసాబ్' చిత్రంతో బిజీగా ఉన్న ప్రభాస్, ఆ తర్వాత 'సీతారామం' ఫేమ్ హను రాఘవపూడి దర్శకత్వంలో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమాకు సంబంధించి విడుదల చేసిన పోస్టర్‌లో సైనికుడి దుస్తుల్లో ఉన్న ప్రభాస్ కాళ్లు మాత్రమే కనిపిస్తున్నాయి. 'ఒక సైనికుడు ఒంటరిగా కవాతు చేస్తాడు' '1932 నుంచి మోస్ట్ వాంటెడ్' వంటి క్యాప్షన్లు సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచుతున్నాయి. ఈ సినిమా టైటిల్‌ను ప్రభాస్ పుట్టినరోజైన అక్టోబర్ 23న ఉదయం 11:07 గంటలకు వెల్లడించనున్నట్లు మేకర్స్ స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ సినిమా రెండో ప్రపంచ యుద్ధం నేపథ్యంలో సాగే ఒక పీరియాడిక్ ప్రేమకథగా ప్రచారం జరుగుతోంది. అయితే, తాజా పోస్టర్‌లోని క్యాప్షన్లను బట్టి ఇందులో స్పై థ్రిల్లర్ అంశాలు కూడా ఉండొచ్చని అభిమానులు అంచనా వేస్తున్నారు. దీంతో ప్రభాస్ పాత్రపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన కొత్త నటి ఇమాన్వి హీరోయిన్‌గా నటిస్తున్నట్లు సమాచారం. 'సీతారామం' వంటి క్లాసిక్ ప్రేమకథతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన హను రాఘవపూడి, ప్రభాస్‌తో సినిమా చేస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని 2026 డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

# కళాకారులకు పారితోషికమే కాదు గౌరవం కూడా ఇవ్వాలి - సీనియర్ నటుడు నరేశ్

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన కె రాంప్ సినిమా విజయం సాధించిన సందర్భంగా నిర్వహించిన సక్సెస్ మీట్‌లో సీనియర్ నటుడు నరేశ్ నిర్మాతల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. నరేశ్ మాట్లాడుతూ, "నేను రెండు దశాబ్దాలుగా సినీ పరిశ్రమలో ఉన్నాను. ఈ కాలంలో 200లకు పైగా నిర్మాతలను చూశాను. చాలా మంది నిర్మాతలు కళాకారులకు కేవలం పారితోషికం ఇస్తే సరిపోతుందని అనుకుంటారు. కానీ కష్టపడి పనిచేసే వారికి డబ్బుతో పాటు గౌరవం కూడా ఇవ్వాలి" అని అన్నారు. అదే సమయంలో ఈ సినిమా నిర్మాత రాజేశ్‌ను ప్రశంసిస్తూ, "ఆయన ఆర్టిస్టులను ఎంతో గౌరవంగా చూసుకుంటారు. అందుకే ఆయనంటే నాకు చాలా ఇష్టం" అని తెలిపారు. కిరణ్ అబ్బవరం సినిమా హిట్ కావడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన నరేశ్.. "యంగ్ టీం ఎప్పుడూ కష్టపడి పనిచేస్తుంది. ఈ సినిమా విజయం దానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. కాగా, నిర్మాతలపై నరేశ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశమయ్యాయి.



Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com